క్లుప్తంగా

కాంగ్రెస్ గూటికి వైస్ ఎంపీపీ?

సదాశివనగర్: సదాశివనగర్ వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్‌లో సముచిత స్థానం దక్కడం లేదని ఆయన ఇటీవల ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఆయన త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతారనే ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే జాజాల సురేందర్‌పై తనకు ఎలాంటి అంతర్గత విభేదాలు లేవని చెబుతూనే ఆ పార్టీని వీడాడు. కమ్యూనిటీ భవన నిర్మాణాలకు తనకు సమాచారం ఇవ్వకుండా నిధులు కేటాయించడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం.

వైకుంఠ రథం అందజేత



బాన్సువాడ రూరల్: మండలంలోని దేశాయిపేట్ గ్రామానికి చెందిన ఏధుగని రామస్వామి తన భార్య అక్షిత జ్ఞాపకార్థం వైకుంఠ రథాన్ని మంగళవారం సర్పంచ్ శ్రావణ్‌కు అందజేశారు. కార్యక్రమంలో గాండ్ల సాయిలు, గంట గంగాధర్, సాగర్, విఠల్, బాలు, సలాం, సాహెబ్, పంచాయితీ కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

రామారావు మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన



నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండలంలోని బీర్కూర్ తండాలో ఏర్పాటు చేసిన రామారావు మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. బంజారాలు ఏర్పాటు చేసిన బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని ఆయన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ



కామారెడ్డి టౌన్: క్షయ వ్యాధిగ్రస్తులకు మంగళవారం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో పౌష్టికాహారం అందజేశారు. బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇన్‌చార్జి రమణారెడ్డి సహకారంతో నాలుగు నెలలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో టీబీ సమన్వయ కర్త శోభారాణి, డీపీసీ నీలిమ, శ్రీనివాస్, శ్రీకాంత్, బీజేపీ నాయకులు నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిహారం ఇవ్వాలి



నిజాంసాగర్: నాగమడుగు ఎత్తిపోతల నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నిజాంసాగర్ గెస్ట్ హౌస్ వద్ద రైతులతో కలిసి ఆయన మాట్లాడారు. మంజీరా నదిపై నిర్మిస్తున్న నాగమడుగు ఎత్తిపోతల పథకాన్ని ఒడ్డేపల్లి ఎత్తిపోతల పథకంగా నామకరణం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు జనార్దన్‌రెడ్డి, ప్రజా పండరి తదితరులు పాల్గొన్నారు.

బోరుబావి తవ్వకం



నాగిరెడ్డిపేట: మండలంలోని మెల్లకుంటతండాలో మంగళవారం జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్‌రెడ్డి, ఎంపీడీవో రఘు, ఎంపీవో శ్రీనివాస్ బోరుబావి తవ్వకం పనులను ప్రారంభించారు. తండాలో తాగునీటి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సవాయిసింగ్, బీఆర్ఎస్ నాయకులు వసూరాం, దేవిసింగ్, హరిలాల్ పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూలుపై దృష్టి సారించాలి

నాగిరెడ్డిపేట: ఇంటి పన్ను వంద శాతం వసూలుపై దృష్టి సారించాలని మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. మండలంలోని పల్లెబోగుడతాండ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు.

ఘనంగా మార్కండేయ జయంతి

- కామారెడ్డి నగరంలో బైక్ ర్యాలీ
- కలశాలతో భక్తుల ఊరేగింపు
- పలు ఆలయాల్లో అభిషేకాలు



కామారెడ్డిలో ర్యాలీ..



సదాశివనగర్‌లో నంది విగ్రహం వద్ద కలశాలతో మహిళలు



కామారెడ్డి నగరంలో..



భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లిలో..



దోమకొండలో శివపార్వతుల కల్యాణం..



బీబీపేట చెరువులో నుండి గంగా జలాన్ని తెస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: పద్మశాలీల కుల బాంధవుడు మార్కండేయ జయంతి కార్యక్రమాలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మహిళలు కలశాలతో మార్కండేయుడితో కూడిన శివుడి ప్రతిమకు అభిషేకం చేసి అనంతరం హోమం నిర్వహించారు. పద్మశాలి కులానికి చెందిన వారు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు చాట్ల రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి తుమ్మ రమేష్ క్యాషియర్ రుమాండ్ల మహేందర్ ఆధ్వర్యంలో కామారెడ్డిలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం స్నేహపురి కాలనీలోని మార్కండేయ ఆలయంలో పూజలు నిర్వహించారు. లింగంపేటలో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో మార్కండేయుని చిత్రపటం ఏర్పాటు చేసి ఊరేగించారు. సదాశివనగర్ 44వ నెంబర్ జాతీయ రహదారి నుంచి శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం వరకు కళశాలతో ఊరేగింపుగా వెళ్లి స్వామికి జలంతో అభిషేకం నిర్వహించారు. దోమకొండ మార్కండేయ స్వామికి దాతల సహకారంతో నిర్మించిన 2 కిలోల వెండి మకరతోరణం అందజేశారు. బీబీపేట పెద్ద చెరువు నుండి కళశాల్లో గంగా జలాన్ని తీసుకువచ్చి మార్కండేయకు అభిషేకం చేశారు. దోమకొండలో పద్మశాలి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఐరేని నర్సయ్య, జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద, సర్పంచ్ నల్లపు అంజలి, ఎల్లారెడ్డి పట్టణంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు పద్మ దశరథం, బిచ్కుందలో ఎంపీపీ అశోక్ పటేల్, కామారెడ్డి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు సీహెచ్ లక్ష్మీనరసింహులు తదితరులు పాల్గొన్నారు.



బాన్సువాడలో డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి



గాంధారిలో కలశాలతో వెళ్తున్న భక్తులు



దోమకొండలో యజ్ఞంలో పాల్గొన్న భక్తులు



ఎల్లారెడ్డిలో..



దోమకొండలో వెండి తోరణం బహూకరణ



రాజంపేటలో మార్కెండేయ విగ్రహం ఊరేగింపు



మద్నూర్‌లో..



లింగంపేటలో..

బాగా చదవాలి.. ప్రతిభ చూపాలి

- విద్యార్థులను అభినందించిన కలెక్టర్



విద్యార్థులకు జ్ఞాపికలు అందజేస్తున్న కలెక్టర్

పిట్లం: జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో హర్యానా రాష్ట్రం కురుక్షేత్రం పట్టణంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ ట్రైనింగ్ క్యాంపులో ప్రతిభ చూపిన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, బ్లుబెల్స్ విద్యార్థినుల కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించి జ్ఞాపికలను అందజేశారు.

మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నిర్వహించిన 11 అంశాల్లో 9 అంశాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించడం అభినందనీయం అన్నారు. బాగా చదివి ప్రతి రంగంలో ప్రతిభ చూపుతూ ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. స్థానిక ఉర్దూ మీడియం పాఠశాలలో సిబ్బంది కొరత ఉందని బీఆర్ఎస్ నాయకులు విజయ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజాగౌడ్, జెడ్పీటీసీ రికెల శ్రీనివాస్‌రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటి రాష్ట్ర కమిటి సభ్యులు సంజీవ్‌రెడ్డి, బాన్సువాడ డివిజన్ చైర్మన్ వేణు, మండల వైస్ చైర్మన్ బోడ్లరాజు, తహసీల్దార్ రాంమోహన్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

తపాలా బీమా సద్వినియోగం చేసుకోవాలి



రాజంపేట: తపాల శాఖ ద్వారా అమలు చేస్తున్న బీమాను సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి తపాల శాఖ ఇన్‌స్పెక్టర్ జె.శ్రావణి కుమార్ సూచించారు. మంగళవారం ఆయన రాజంపేటలో తపాల జీవిత బీమా మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక తపాల శాఖ అధికారి కె భిక్షపతి, వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్ ఘనంగా నిర్వహహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ హేమచందర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

నైపుణ్యతను వెలికి తీసేందుకే క్రీడలు



పోటీలను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నిజాంసాగర్: యువకుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీసేందకు క్రీడలు ఎంతో అవసరమని నర్వ గ్రామ సర్పంచ్ గొర్గంటి సంగమణి అన్నారు. మంగళవారం మండలంలోని నర్వ గ్రామ యువతకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోర్గంటి రాములు, పెద్దసాయాగౌడ్, అంజయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఇబ్రాహింపేట్ జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం సర్పంచ్ మాలెపు నారాయణరెడ్డి, ఎంపీటీసీ ఉద్దర కళావతి హన్మాండ్లుతో కలిసి క్రీడాపోటీలను ప్రారంభించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. ప్రధానోపాధ్యాయులు వెంకాగౌడ్, ఉపాధ్యాయులు కుషాల్ పాల్గొన్నారు.

చలో ఢిల్లీ పోస్టర్ల ఆవిష్కరణ

ఎల్లారెడ్డిరూరల్: సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలన, అభివృద్ధి, వాస్తవాలు అనే అంశంపై 30, 31 తేదీల్లో ఢిల్లీలో చేపట్టిన కార్యక్రమానికి సంబంధించి చలో ఢిల్లీ పోస్టర్లను తెలంగాణ జన సమితి (టీజేఎస్) నాయకులు ఎల్లారెడ్డిలో ఆవిష్కరించారు.



అర్హులైన సంఘాలకు రుణాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం రవీందర్



సదాశివనగర్‌లో మాట్లాడుతున్న ఏపీఎం

తాడ్వాయి: అర్హులైన మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని ఐకేపీ ఏపీయం రవీందర్ అన్నారు. తాడ్వాయిలోని ఐకేపి కార్యాలయంలో మంగళవారం మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న శ్రీనిధి, బ్యాంకు లింకేజి రుణాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐదు సంఘాలకు ఒక బుక్ కీపరు ఉండేలా చూడాలన్నారు.

సదాశివనగర్: రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం రాజిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. సంఘాల్లోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కుంట రజిత, సీసీలు రాములు, లింగం, ఆంజనేయులు, నరేందర్‌రెడ్డి, కృష్ణాంజలి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు నిర్మాణ పనుల పరిశీలన

బాన్సువాడ టౌన్: తాడ్కోల్ శివారులో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల సమీపంలో చేపడుతున్న వాటర్ ట్యాంకు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ మంగళవారం పరిశీలించారు. పనులు చివరి దశకు చేరుకున్నాయని ఆయన తెలిపారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో తాడ్కోల్‌లో వెయ్యి ఇళ్ల నిర్మాణం చేపట్టామని, ఇందులో 500 ఇళ్లు లబ్ధిదారులకు అందజేశామని, త్వరలో మరో 500 ఇళ్లను అర్హులైనవారికి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఏజాస్, అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, పిట్ల శ్రీధర్, నార్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

బంద్ పాక్షికం

బాన్సువాడ టౌన్: హిందూ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం బాన్సువాడలో తలపెట్టిన బంద్ పాక్షికంగా కొనసాగింది. దుకాణాలు మధ్యాహ్నం వరకు బంద్ ఉంచి మళ్లీ తెరిచారు. హోటళ్లు, పెంట్రోల్ బంకులు యథావిధిగా తెరిచి ఉంచారు. బీజేపీ, బీజేవైఎం నేతలను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని పిట్లం స్టేషన్‌కు తరలించారు. బంద్ దృష్ట్యా పట్టణంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బీజేపీ, బీజేవైఎం నాయకులు శంకర్‌గౌడ్, కోనాల గంగారెడ్డి, రాజాసింగ్, శ్రీధర్, సాయిబాబా, శ్రీనివాస్‌ను అరెస్టు చేశారు.



పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు

దుప్పట్ల పంపిణీ

పెద్దకొడప్‌గల్: మండల కేంద్రమైన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన దుప్పట్లను విద్యార్థినులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నళిని, ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ తిర్మల్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు..

మాచారెడ్డి: మండల కేంద్రంలోని గిరిజన మినీ గురుకులం బాలికల పాఠశాల విద్యార్థినులకు మాచారెడ్డి ఎంపీటీసీ సభ్యురాలు రావుల వినోద బ్యాగులు, షూస్, కాస్మోటిక్ కిట్స్ అందజేశారు.



పెద్దకొడప్‌గల్‌లో విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

కార్యక్రమంలో వినియోగదారుల సంఘం మండల కార్యదర్శి ప్రభాకర్ పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ సభ్యులకు సన్మానం

లింగంపేట: వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)లో పదవులు దక్కించుకున్న వైస్ చైర్మన్ ఒంటరి సిద్దారెడ్డి, డైరెక్టర్లు ఫతియోద్దీన్, రాజశేఖర్‌రెడ్డి, దేశ్యానాయక్‌లను మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. అందుబాటులో ఉండి ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, పలు గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మికం

■ పేదల సేవే భగవంతుడి సేవ



భిక్కనూరు: పేదలకు సేవ చేస్తే భగవంతుడిని సేవించడమే అవుతుందని విశాఖపట్టణానికి చెందిన బిషప్ టైటస్ అన్నారు. మంగళవారం మండలంలోని కాచాపూర్‌లో నిర్వహించిన చర్చి తొమ్మిదో వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరిలో భగవంతుడిని చూసినప్పుడే మానవ జీవితానికి సార్థకత లభిస్తుందన్నారు. అనంతరం కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాలిరెడ్డి, మాజీ ఎంపీపీ తొగరి సుదర్శన్, డాక్టర్ జీవై దాస్ ఎల్లం, కామారెడ్డి ఏఎస్పీ అనోన్య, విక్టోరియ సుగుణ పాల్గొన్నారు.

■ మైసమ్మ ఆలయంలో భక్తుల సందడి

నస్రుల్లాబాద్: మండలంలోని మైలారం కొచ్చరి మైసమ్మ ఆలయంలో మంగళవారం భక్తుల సందడి నెలకొంది. భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

■ అయ్యప్ప ఆలయానికి విరాళం

మద్నూర్: మండల కేంద్రమైన మద్నూర్‌లో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ రూ. 50 వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు హన్మండ్లు, లక్ష్మణ్, డిష్‌రాజు, సంతోష్, విజయ్, సుభాష్, అముల్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

■ శివాలయంలో మహాయజ్ఞం

కామారెడ్డి రూరల్: కామారెడ్డి పట్టణం దేవునిపల్లి శివాలయంలో మంగళవారం అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహరాజ పోషకులు ఆధ్వర్యంలో మహాయజ్ఞం నిర్వహించి శివస్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శివభిక్ష కమిటీ ప్రతినిధులు లద్దూరి లక్ష్మీపతి యాదవ్, ఉరుదొండ నరేష్, నీలం సుధాకర్, చిన్నోళ్ల గోపాల్‌రావు, నీలం వెంకటి, పాతరాజులు, తన్నీరు శేఖర్, సాయాగౌడ్ పాల్గొన్నారు.

■ 26న సరస్వతి ఆలయంలో అక్షరాభ్యాసం

కామారెడ్డి రూరల్: ఇల్చిపూర్‌లో కొలువుదీరిన శ్రీసరస్వతి మాత ఆలయంలో వసంత పంచమి సందర్భంగా 26న అక్షరభ్యాసం చేయనున్నట్లు ఆలయ నిర్మాణ దాత పార్శి విఠల్‌పటేల్, కోలాల సిద్దాగౌడ్ తెలిపారు. పూజలో కూర్చొనే పిల్లల తల్లి తండ్రులు సాంప్రదాయ దుస్తులు ధరించి రావాలని నిర్వాహకులు కోరారు.

సంక్షిప్తం

ఆలయ ముఖద్వారం నిర్మాణానికి విరాళం

కామారెడ్డి అర్బన్: కన్యకా పరమేశ్వరి ఆలయ ముఖద్వారం నిర్మాణానికి రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా రూ.1.50 లక్షలు విరాళంగా అందజేశారు. కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎం.శ్రీకాంత్ గుప్తా, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వి.మహేష్‌గుప్తా, ప్రతినిధులు వై.నాగేశ్వరరావు, భూమేష్, సేవాదళ్ అధ్యక్షుడు డాక్టర్ బాలు, చింతల లక్ష్మీపతి పాల్గొన్నారు.

జాతీయ ఓటరు దినోత్సవానికి ఏర్పాట్లు

సదాశివనగర్: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ ధన్వాల్, ఆర్ఐ సాహితీ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ మంగళవారం అన్ని గ్రామాల్లో బీఎల్‌వోలు అందుబాటు ఉండి ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. ఓటు ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు.

ఎక్సైజ్ అధికారుల తనిఖీ

రాజంపేట: మండలంలోని ఆర్గొండ గ్రామంతో పాటు సంతాయిపేట, చిట్యాల, తాడ్వాయి గ్రామాలల్లోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించినట్లు ఎక్సైజ్ అధికారి పోతిరెడ్డి తెలిపారు. అనుమతిలేకుండా మద్యం విక్రయాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ లు జీవన్, శరత్, సాగర్ పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ విరాళం

బీబీపేట: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు బీబీపేటకు చెందిన దుంప యాదగిరి మంగళవారం మైక్ సెట్‌ను విరాళంగా అందజేశారు.

పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలి

లింగంపేట: పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు స్థానిక గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు యువత సద్వినియోగం చేసుకోవాలని గ్రంథ పాలకుడు శ్రీనివాస్ సూచించారు.

బోర్ డ్రిల్లింగ్ పనులు ప్రారంభం

కామారెడ్డి రూరల్: మండలంలోని నర్సన్నపల్లిలో మంగళవారం బోర్ డ్రిల్లింగ్ పనులను వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్, సర్పంచ్ ద్యాప హన్మాండ్లు ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ పాత లక్ష్మణ్, డైరెక్టర్ రాంరెడ్డి పాల్గొన్నారు.

ఆధార్ అనుసంధానం తప్పనిసరి

కామారెడ్డి రూరల్: ఉపాధి హామీ కూలీలు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని ఎంపీవో మలహరి సూచించారు. గ్రామీణ క్రీడా ప్రాంగణం త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.